




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గురువారం 02-10-2025 పేజీలు : 8

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# విశాఖలో కొండలు మాయం

•ప్రమాదంలో ప్రకృతి పర్యావరణం •కొండల పై భారీ భవనాలు,ఇళ్ళు,పరిశ్రమలు •కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనలకు తిలోదకం •కొండలను ధ్వంసం చేస్తున్న భూ కబ్జాదారులు,రియల్ వ్యాపారాలు •ప్రమాదం అంచులో ప్రజల నివాస గృహాలు •ఇప్పటికే అనేకం కొండ కూలిన ప్రమాద సంఘటనలు •ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలు హరి •ప్రకృతి అందాలు కోలుపోతున్న విశాఖ స్మార్ట్ సిటీ •వన్యప్రాణులకి ప్రాణ సంకటం •అరుదైన మొక్కలు,చెట్లు ధ్వంసం •కొండల పరిరక్షణ కు ప్రభుత్వం దృష్టి సారించాలి




2వ పేజీలో

## మహాలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



2వ పేజీలో






## బాధితులకు తోడుగా సీపీ..శంఖబ్రత బాగ్చీ..

•రోడ్డు ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందజేత

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

రోడ్డు ప్రమాద బాధితులకు నష్టపరిహారం అందజేసినట్లు విశాఖ పోలీసులు తెలియజేశారు. రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా ఇద్దరు బాధితులకు రూ. 1,00,000 లు పరిహారం

# గూగుల్ కు భూసేకరణ జరగాల్సిందే..!

ఆటంకాలు కలిగిస్తే ఉపేక్షించేదిలేదు..

రైతుల పేరుతో తప్పుడు కేసులపై సీఎం ఆగ్రహం

పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కు స్పష్టమైన ఆదేశాలు..

2వ పేజీలో

YSRCP

వైకాపా బినామీ లను గుర్తించాలి..!



# ప్రైవేట్ ట్రావెల్స్ దందా పై రవాణా శాఖ పంజా..!!

సూర్య ఎఫెక్ట్

•పండగ పేరుతో రేట్లు బాదుడే బాదుడు •విశాఖ లో 14 ప్రైవేట్ బస్సులపై కేసులు నమోదు చేసిన రవాణా శాఖ •సూర్య దినపత్రిక వార్తకు స్పందించిన అధికారులు






- దీంతో ప్రైవేట్ బస్సులపై పూర్తిస్థాయిలో నిఘా
- ఎక్కడకక్కడ తనిఖీలు
- అధిక టికెట్ల ధరలతో ప్రయాణికుల జేబులు గుల్ల

2వ పేజీలో



## సెంటనరీ మెగా క్రికెట్ కప్ ఎంట్రీలు

⇨పంపించేందుకు అక్టోబర్ 8 వరకు సమయం

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 1, మేజర్ న్యూస్:** ఏ యూ సెప్టెంబర్ 28: ఆంధ్ర విశ్వవిద్యాలయం సెంటనరీ మెగా క్రికెట్ కప్ ఎంట్రీలు పంపించేందుకు అక్టోబర్ 8 వరకు సమయం ఉందని ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య ఎస్. విజయమోహన్ తెలిపారు. ఈసందర్భంగా తెలియజేస్తూ ఈ మెగా క్రికెట్ టోర్నమెంట్ 2025-26 పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల క్రీడాకారులు ఈపోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా తెలిపారు. కళాశాలల పిజికల్ డైరెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తమ ఎంట్రీలు సకాలంలో పంపించాలని సూచించారు. మెగా ఈవెంట్ కు ప్రత్యేకంగా ప్రైజ్ మని కూడా అందచేసున్నామన్నారు. గోల్డెన్ జూబ్లీ క్రీడా మైధానంలో ప్రారంభ పోటీలు జరుగుతాయని, అలాగే ఏయూ ఇంజనీరింగ్

తరువాయి 3వ పేజీలో

# విశాఖ లో కొండలు మాయం

(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)

పర్యావరణానికి,పచ్చదనానికి ప్రకృతి విపత్తులు నుంచి రక్షణ కల్పించడానికి సహజ సిద్ధంగా విశాఖలో పూర్వం నుంచి ఉన్న కొండలు రానురాను కనుమరుగు అవుతున్నాయి.ప్రభుత్వం ఒకప్రక్క ఈ కొండలను వివిధ రకాల సంస్థలను నెలకొల్పడానికి ఇచ్చేస్తుంది.మరోప్రక్క ఈ పచ్చని కొండలను భూ బకాసురులు కబ్జాలు చేసి కొండలను మింగేస్తున్నారు.మరోపక్క నివాసాలు కోసం ప్రజలు ఈ కొండలను ఆక్రమించి ఇళ్ళులు కట్టేస్తున్నారు.ఇప్పటికే ఈ నగరం చుట్టూ ఉన్న కొండల పై నివాసీత కాలనీలు కూడా పుట్టుకు వచ్చాయి.ప్రకృతి అందాలతో కనువిందు చేసే పచ్చటి కొండలు అభివృద్ధి పేరిట ప్రభుత్వం,అవసాల పేరిట ప్రజలు సర్వనాశనం చేస్తున్నారు.భూ కబ్జాదారులు అయితే ఈ కొండలను అక్రమంగా ఆక్రమించి వాటిని యంత్రాలతో పగలగొట్టి చదును చేసి ప్లాట్లు గా తయారు చేసి లక్షలాది రూపాయలకి ఇతరులకు అమేస్తున్నారు.ఇన్ని జరుగుతున్న ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం,అటవీ శాఖ పచ్చటి కొండలను కాపాడుకోవడానికి కనీసం రక్షణ చర్యలు తీసుకోవడం లేదు.అసలు తమకు బాధ్యత లేనట్టు గానే ప్రభుత్వ యంత్రాంగం వ్యవహరిస్తున్నది.ఇప్పటికీ కొండల పైన వేలాది సంఖ్యలో నివాస గృహాలు ప్రజలు ఏర్పాటు చేసేసుకున్నారు.అయితే ఈ కొండల పై నివసించడం ఎంత ప్రమాదకరమో తెలియక అప్పుడప్పుడు వర్షకాలంలో ప్రకృతి ప్రమాదాల మూలంగా జరుగుతున్న కొండలు జారిపడి ఇళ్ళులు కూలిపోవడంతో పాటు అందులో నివసిస్తున్న కుటుంబాలో వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకోవడం తో పాటు తీవ్ర గాయాలుపాలై శాశ్వత వికలాంగులుగా మారిపోతున్నారు.

**కంచె చేను మెసిన విధంగా ప్రభుత్వమే నగరంలో కొండలను నాశనం చేస్తుంది...?**

పాలక ప్రభుత్వాలు అనేకరకాల పాలసీలను అమలు చేస్తూ విశాఖ నగరంలో ఉన్న పచ్చటి కొండలను నాశనం చేయడానికే కంకణం కట్టుకుంది.కొండల పై ఐటీ పరిశ్రమలు,సినీ స్టూడియోలు,హొటళ్ళు,రెస్టారెంట్లు,పర్యాటక విడిది గృహాలు,నిర్మాణాలకు ప్రభుత్వాలు జిల్లా యంత్రాంగం పై వత్తిడి తెచ్చి వీటిని కొండల పై ఇప్పటికే నిర్మించేశారు.హుదూద్ తుఫాన్ లు ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రజలకు రక్షణగా నిలబడే కొండలను ప్రవేటు సంస్థలకు ధారాదత్తం చేసేసారు.కేవలం ప్రభుత్వ ఆదాయం కోసమే కొండలను నాశనం చేసేస్తున్నారు.మరోపక్కకొండల మట్టి,రాళ్ళ వ్యాపారం కోసం అక్రమంగా క్వారీలకు అనుమతులు ఇచ్చేస్తున్నారు.పర్యాటకులను ఆకర్షించే విధంగా కొండల పై మొక్కలతో,చెట్లతో పార్కులు నిర్మించవలసి ఉండగా కొండలను పిండి చేసి భారీ భవంతులను నిర్మించి ప్రకృతి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు.డాల్ఫిన్ కొండలు,మధురవాడ,

మల్కాపురం,పెందుర్తి, గోపాలపట్నం,గాజువాక, భీమిలీ, పద్మనాభం, ఆగనంపూడి,కేజీహెచ్ ఇసుకకొండ,అరిలోవ, విశాలాక్షినగర్,సింహాచలం కొండల పై విచ్చలవిడిగా ప్రజలు ఆక్రమించి ఇళ్ళులు కట్టుకున్నారు.కొండలను కాంక్రీటు జంగిల్ గా మార్చేశారు.ఈ కొండల పై ఉన్న అడవుల్లో వన్యప్రాణులకు బ్రతకడానికి అవకాశం లేకపోవడంతో పులులు,పాములు,అడవి పందులు,జింకలు తదితర వన్యప్రాణులు జనరణ్యంలోకి వచ్చేస్తున్నాయి.ఇటువంటి సంఘటనలు అనేకం గతంలో జరిగాయి.ఇప్పుడు కూడా జరుగుతున్నాయి.

**ప్రమాదం అంచులో ప్రజలు..**

నివాసాలు కోసం కొండలను ఆక్రమించి ఇళ్ళులు నిర్మించుకున్న ప్రజలు వారు ప్రమాదం అంచున ఉన్నట్లు తెలుసుకోలేకపోతున్నారు.భౌగోళిక పరంగా విశాఖ నగరంలో ఉన్న కొండలు చాలా ప్రమాదకరమైనవని భూ శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి గతంలో నివేదికలు కూడా ఇచ్చారు.ఇక్కడ ఉన్న కొండలన్నీ ఎర్రమట్టి,చిన్న పెద్ద రాళ్లతో ప్రకృతి సిద్ధంగా ఉన్నాయని వాటిపై మొక్కలు,వృక్షాలు ఉండి కొండలు జరిపడిపోకుండా పరిస్థితిలో ఉన్నాయని నివేదికలో తెలపడం జరిగింది.భారీ వర్షాలు,తుఫాన్లు వచ్చినప్పుడు కొండ పై నుంచి వచ్చే భారీ నీటి ప్రవాహానికి మట్టి కరిగిపోయి చిన్న,పెద్ద కొండ రాళ్ళు జారిపోవడంతో కొండవాలు ప్రాంతల్లో ఇళ్ల పై జారిపడి ఇళ్ళులు ధ్వంసం అవడంతో పాటు అందులో ఉన్న నివసిస్తున్న ప్రజలు మరణించే ప్రమాదం ఉన్నట్లు తెలిసినప్పటికీ నగర పాలక సంస్థ ఈ కొండల పై ఉన్న ఇళ్ళ కాలనీలను మరోప్రక్క అభివృద్ధి చేస్తున్నది.వాస్తవంగా ప్రభుత్వం కొండలువాలు పై ప్రమాదకరమైన పరిస్థితుల్లో నివసిస్తున్న ప్రజల ఇళ్ళులను ఖాళీ చేయించి పేద వర్గాలకు మైదాన ప్రాంతాల్లో ఇళ్ళులు నిర్మించి కేటాయించివలసి ఉండగా అటువంటి చర్యలు ఏమి చేపట్టలేదు.ఈ కొండల పై ఉన్న ఇళ్ళలకు కొన్నిచోట్ల మంచినీరు,విద్యుత్తు,రహదారులు,రక్షణ గోడలు డ్రైనేజ్ వ్యవస్థ లేని పరిస్థితుల్లో ఉన్నాయి.ఇవన్నీ కల్పించడంలో తలకిమించిన భారం జీవీఎంసీ కి మారింది.ఇప్పటికేనా జిల్లా యంత్రాంగం విశాఖలో ఉన్న కొండలను పరిరక్షించాలని పర్యావరణ ప్రియులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గూగుల్ భూసేకరణకు ఆటంకం కలిగిస్తే ఉపేక్షించవద్దు

**విశాఖ సిటీ, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** విశాఖలో గూగుల్ సంస్థ ఆసియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.దీనిపై ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.అయితే, డేటా సెంటర్ ఏర్పాటు బాలారిష్టాలు ఎదుర్కొవడంపై సీఎం చంద్రబాబు నాయుడు అసహనం వ్యక్తం చేశారు. భూసేకరణను వ్యతిరేకిస్తూ రైతుల పేర్లతో తప్పుడు కేసులు వేయడం, చనిపోయిన వ్యక్తి పేరు కూడా ఉండటంపై ఆయన మండిపడ్డారు. అడ్డంకులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలకు ఆదేశించారు. రైతుల డిమాండ్లకు సానుకూలంగా స్పందించిన సీఎం, భూసేకరణను వేగవంతం చేయాలని సూచించారు. భూ సేకరణకు కు ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ నిర్వహణకు ప్రభుత్వం భూ సేకరణ చేపట్టింది.ఇప్పటికే రైతులను ఒప్పించి సేకరణ మొదలు పెట్టింది. విజయనగరం దత్తి గ్రామం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబు బుధవారం ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. ఎయిర్పోర్ట్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ సీఎంకు స్వాగతం పలికారు. గూగుల్ డేటా భూ సేకరణ పనులు ఎంతవరకు వచ్చాయని ముఖ్యమంత్రి గంటాను కలక్టర్ ను విచారించారు. ఈ క్రమంలో కొంతమంది వ్యక్తులు రైతులపేరుతో వివిధ కోర్టుల్లో తప్పుడు దావాలు వేసి భూ సేకరణ అడ్డుకోవడానికి యత్నిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సిఎం దృష్టికి తీసుకు వెళ్ళారు. తప్పుడు కేసులు ఫైల్ చేసిన ఉదంతంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డేటా సెంటర్ భూసేకరణ ప్రగతిని.... ఆ ప్రాంత రైతుల అభిప్రాయాలను సీఎంకు వివరించారు. ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టుకు ఆటంకాలు సృష్టించే ఆలోచనతో వైసీపీ నాయకుల విషయంలో గట్టి చర్యలకు సీఎం ఆదేశించారు. రైతులకు తెలీకుండా వారి పేర్లతో కోర్టులో కేసు వేయడం.. ఆ పేర్లలో మృతి చెందిన రైతు పేరు ఉండడం పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. భూములిచ్చిన రైతులకు ఉద్యోగావకాశాలు, ఉపాధి కోసం షాపింగ్ కాంప్లెక్స్, ఇళ్ల నిర్మాణానికి 3 సెంట్ల స్థలం గురించి ఎమ్మెల్యే గంటా సీఎం దృష్టికి తీసుకువెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. భూసేకరణ ప్రాంతాల్లో ఒకసారి పరిహారాన్ని ప్రకటించిన తర్వాత దాన్ని పెంచడమనేది ఎక్కడా లేదని.. కేవలం ఇక్కడ రైతుల అభ్యర్థన దృష్టిలో ఉంచుకుని రేటు పెంచామని గ్రహించాలని సీఎం పేర్కొన్నారు. త్వరితగతిన భూ సేకరణ పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ కు సూచించారు.

# బాధితులకు తోడుగా సీపీ శంఖబ్రత బాగ్చీ..

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



అందజేయడం జరిగింద న్నారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన రోడ్డు ప్రమాద బాధితుల సహాయక కేంద్రం ద్వారా బాధితులకు పరిహారం అందే వరకు కావలసిన సహాయం అందజేయడం జరుగు తుందని వెల్లడించారు. ఈ సహాయక కేంద్రం తీసుకున్న చర్యల ఫలితంగా ఇటీవల హిట్ అండ్ రన్ కేసులో తీవ్ర గాయాలు పాలైన పెందుర్తి, పురుషోత్తమ పురానికి చెందిన తమరాన సత్యనారాయణ, పెందుర్తి, శారద నగర్ కి చెందిన తేలు చిన్నారావు లకు ఒక్కొక్కరికి రూ. 50,000 లు చొప్పున మొత్తం రూ. 1,00,000లు వారి యొక్క బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు.

ఇంతవరకు 82 మంది బాధితులకు మొత్తం రూ.65,00,000 లక్షల పరిహారం అందజేయడం జరిగిందని చెప్పారు. హిట్ అండ్ రన్ కేసుల్లో ఎవరైనా సహాయం కొరకు, రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం నందు గాని ,లేదా టోల్ ఫ్రీ నెంబర్ 7995095793 కి గాని సంప్రదించాలని విశాఖ పోలీసులు తెలియజేశారు.

# ప్రవేట్ ట్రావెల్స్ దందా పై రవాణా శాఖ పంజా..!!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

అధిక రేట్లతో ప్రవేట్ ట్రావెల్స్ దోపిడి పేరిట సూర్య దినపత్రిక లో వచ్చిన వార్త కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. వెంటనే రంగంలోకి దిగి ప్రైవేటు బస్సు యాజమాన్యాలకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ అధికటిక్కెట్ల ధరల పేరిట ప్రజలను దోపిడి చేస్తున్న వారిపై కొరడా ఝుళిపిస్తున్నారు. దసరా పండుగ నేపథ్యంలో విద్యాసంస్థలకు సెలవులు రావడంతో భారీ సంఖ్యలో చాలామంది అటు ఉద్యోగులు ఇది విద్యార్థులు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ యాజమాన్యాలు ఇదే తమకు మంచి అనుకూలమైన అవకాశం గా భావించి టికెట్ల ధరల రూపంలో ప్రజలను దోచుకుంటున్నారు. విశాఖపట్నంలో సుమారుగా అన్ని ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు కూడా ఇదే విధంగా నడుచుకుంటున్నారు. తమల వీరిపై కొందరు ప్రయాణికులు చాలా సార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించారు. ఒక విధంగా చెప్పాలంటే ప్రేక్షక పాత్ర పోషించారు. ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ యాజమాన్యాల నుంచి అధికారులకు లంచాలు వస్తూ ఉండటం వల్ల ఏ అధికారి కూడా వీరిపై కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. అధికారుల అండదండలు ఉండటంతో ప్రైవేట్ బస్సు యాజమాన్యాలు మరింతగా రెచ్చిపోతున్నారు. ఇష్టానుసారంగా రేట్లు పెంచి ప్రజలను దోచుకుంటున్నారు. దసరా పండుగ సందర్భంగా సరైన సమయం చూసి టిక్కెట్లు అధిక ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీర వ్యవహారంపై గతంలో మీడియాలో కూడా వరుస కథనాలు వచ్చాయి.తాజాగా సూర్య దినపత్రికలో కూడా ఒక వార్త రాయడం జరిగింది. ఈ వార్తకు స్పందించిన అధికారులు తక్షణమే రంగంలోకి దిగడం జరిగింది. అధికారుల తనిఖీలలో విశాఖలో 14 బస్సులపై కేసులు నమోదు చేశారు. దసరా సందర్భంగా వివిధ ప్రైవేట్ ట్రావెల్ బస్సులపై రవాణా శాఖ అధికారులు ఇప్పటికే నిఘా పెట్టడం జరిగింది. ఈ క్రమంలో విశాఖలో మంగళ, బుధవారం నిబంధనలు ఉల్లంఘించిన 14 బస్సులపై కేసులు నమోదు చేశారు. రూ.80 వేల రూపాయలు జరిమానా కూడా విధించారు. పండగల వేళ ప్రయాణికుల నుంచి అధిక ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు అధికారులు హెచ్చరించారు. రవాణా శాఖ నిర్దేశించిన నిబంధనలను అనుసరించి వాహనాలు నడపాలని సూచించారు. పండగల పేరుతో దోపిడీ చేస్తే ఉపేక్షించేది లేదని రెవెన్యూ శాఖ అధికారులు,పోలీసులు కమిషనర్ హెచ్చరించారు. 200, 300 కిలోమీటర్ల ప్రయాణం కి రూ.3000ల నుండి రూ.5000ల వరకు వసూళ్లు చేస్తున్నారని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండగలు వచ్చాయి అంటే చాలు బ్రోకర్లు హవా ఎక్కువై ఈ దందా సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంలో బ్రోకర్లు హల్చల్ చేస్తూ ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలకు అనుకూలంగా పనిచేస్తున్నారు. దసరా సెలవులు పూర్తి అయిన తర్వాత సొంత ఊర్లు వెళ్ళినవారు తిరిగి వచ్చే సమయంలో కూడా మళ్లీ అధిక ధరలకు టిక్కెట్లు విక్రయించి సొమ్ము చేసుకోవడం జరుగుతూ వస్తూ ఉంది. ఇది ప్రతి ఏడాది కూడా జరుగుతూ ఉంది. దసరా సీజన్ మాత్రమే కాదు సంక్రాంతి సీజన్ లో కూడా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రయాణికులపై టిక్కెట్ల రూపేనా అధిక భారం మోపుతున్నారు. ప్రస్తుతం దసరా హడావిడి ఎక్కువగా ఉండటంతో దూరప్రాంతాలు వెళ్లేవాళ్లు చాలా వరకు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులోనే ఆశ్రయిస్తూ వస్తున్నారు. ఇదే తమక అనుకూలంగా భావించిన వారు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. వీరి పట్ల అధికారులు మెతక వైఖరి ప్రదర్శించడం వల్ల ప్రైవేట్ బస్సుల యజమాన్యాల ఆగడాలు మరింత ఎక్కువయ్యాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాల ఆగడాలకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# మహాలక్ష్మి అలంకరణలో కనకమహాలక్ష్మి అమ్మవారు



**విశాఖపట్నం, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి మహెూత్సవంలో భాగంగా కనకమహాలక్ష్మి అమ్మవారు మహాలక్ష్మి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని కాయగూరలతో శాకాంబరి రూపంలో మహాలక్ష్మి గా ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం ఈవో శోభారాణి అన్ని ఏర్పాట్లు చేశారు.

## నగర ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

**- నగర మేయర్, జీవీఎంసీ కమిషనర్**




**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

మహావిశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాసరావు, కమిషనర్ కేతన్ గార్గ్ నగర ప్రజలకు విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారిరువురూ దుర్గాదేవి నగర ప్రజలను కష్టాల నుండి గట్టెక్కించాలని, అందరి జీవితాలలో ఆనంద వెలుగులు నింపాలని, జగన్మాత అయిన దుర్గమ్మ క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలను ప్రజలందరికీ ప్రసాదించాలని కోరుకున్నట్లు వారు తెలిపారు.

## పింఛన్ల పంపిణీలో రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉంది

**- పప్పు రాజారావు**



**గాజువాక, అక్టోబర్ 01, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం జీవీఎంసి 71వ వార్డు శ్రీరామ్ నగర్ సచివాలయం పరిధి శ్రీరామ్ నగర్ లో వృద్ధాప్య, వితంతు, వికలాంగులకు ఎన్టీఆర్ బరోసా పెన్షన్లు బుధవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు పెన్షన్లు ఇచ్చే కార్యక్రమములో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు, వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పప్పు రాజారావు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పప్పు రాజారావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ప్రతినెల ఒకటవ తారీకున ఉదయం నుంచి సాయంత్రం లోపున పెన్షన్లు ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నారని తెలిపారు. వృద్ధులు, వితంతువులకు 4000 వేలు, వికలాంగులకు 6000 వేలు, మంచానికే పరిమితమైన పూర్తి స్థాయి వికలాంగులకు 15000 వేలు పెన్షన్లు ఇవ్వడం దేశంలోనే ప్రథమ స్థానములో ఉన్న కూటమి ప్రభుత్వంకే సాధ్యమైంది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ , కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సహకారముతో బడుగు బలహీన వర్గాల వారికి చేయూత నివ్వడం నారా చంద్రబాబు పరిపాలన దక్షతకు నిదర్శనమని పప్పు రాజారావు అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు నగర మేయర్ స్వాగతం



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విజయనగరం పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విశాఖపట్నం విమానాశ్రయంలో బుధవారం ఆత్మీయ స్వాగతం పలికిన నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తోపాటు ఇతర ప్రజా ప్రతినిధులు విశాఖ పార్లమెంటు సభ్యులు ఎమ్.శ్రీ భరత్, ప్రభుత్వ విప్ గణబాబు, భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు, ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్టు చైర్మన్ సీతంరాజు సుధాకర్, ఏపీ గ్రోవర్స్ ఆయిల్స్.. సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండిబాబ్జీ, సీఎంవో కార్యదర్శి ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ తదితరులు ముఖ్యమంత్రి కిస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆరోగ్య విషయాలను స్వయంగా అడిగి తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# ఘనంగా భీమిలి ఉత్సవ్

**- టూరిజం అధికారులతో గంటా**



**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

ప్రజలందరూ గుర్తు పెట్టుకునేలా భీమిలి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఎం.వి.పి. కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం జిల్లా టూరిజం అధికారులతో ఆయన సమావేశమయ్యారు. నవంబర్ 29, 30 తేదీలలో జరగనున్న భీమిలి ఉత్సవాల ఏర్పాట్ల గురించి టూరిజం అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. టీడీపీ హయంలో విశాఖ ఉత్సవ్.. భీమిలి ఉత్సవ్.. విశేష ప్రాచుర్యం పొందిన విషయం విదితమే. వైసీపీ అధికారంలో ఉండగా ఈ ఉత్సవాల నిర్వహణను నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ఏడాది విశాఖ, భీమిలి ఉత్సవ్ లు రెండూ జరపాలని నిర్ణయించారు. రెండు రోజుల కార్యక్రమాల నిర్వహణ.. బడ్జెట్.. ఇతర ఏర్పాట్ల గురించి ఈ సందర్భంగా చర్చించారు. పడవల పోటీలు, ముగ్గుల పోటీలు, కోలాటాలు తదితరాలు నిర్వహించి స్థానికులను కూడా భాగస్వామ్యం చేయాలను గంటా సూచించారు. పూర్తి స్థాయి సన్నద్ధతతో మరోసారి సమావేశమై ఏర్పాట్లకు తుది రూపు ఇవ్వాలని నిర్ణయించారు. టూరిజం ఆర్డీ కల్యాణి, జిల్లా టూరిజం అధికారి మాధవి, డివిజనల్ మేనేజర్ జగదీష్, అసిస్టెంట్ మేనేజర్ బసంత్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు కట్టడిపై అవగాహన కల్పించాలి

**- బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ హరీంధ్ర ప్రసాద్**



**విశాఖ సిటీ, అక్టోబర్ 01, మేజర్‌న్యూస్:** సైబర్ మోసాలపై ప్రజలను అప్రమత్తం చేయాలని వివిధ బ్యాంకుల ప్రతినిధులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు . విశాఖపట్నం జిల్లా కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అర్బన్, రూరల్ ప్రాంతాల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు, ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. అధిక మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరిగే సమయంలో బ్యాంకర్లు సునిశిత పరిశీలన చేయాలన్నారు. ఎవరైనా ఒత్తిడికి గురైనా, సందేహస్పద వ్యవహార శైలి ఉన్నా గమనించి తగిన చర్యలు చేపట్టాలని, ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాలని పేర్కొన్నారు. విశాఖపట్టణంలో ఇటీవల జరిగిన పలు ఘటనలను సోదాహరణంగా వివరిస్తూ బ్యాంకర్లు ప్రజలకు ఇలాంటి విషయాల్లో అండగా నిలవాలని హితవు పలికారు. సామాన్యులు, రైతుల ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని, సులభతర విధానంలో రుణాలు మంజూరు చేయాలని సూచించారు. స్వయం ఉపాధి నిమిత్తం వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే వారికి పూర్తిస్థాయి సహకారం అందించాలన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా చేపట్టబోయే ప్రాజెక్టులకు బ్యాంకులు మద్దతు తెలిపాలని, కొత్తకొత్త ప్రాజెక్టులతో వచ్చే వారికి సహకారం అందించాలని సూచించారు. జూన్ క్వార్టర్లో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులకు, బ్యాంకర్లకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. రుణాల నిమిత్తం ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిశీలించి చర్యలు చేపట్టాలన్నారు. అర్హత, అనర్హతల విషయంలో వీలైనంత త్వరగా సమాధానాలు ఇవ్వాలని బ్యాంకర్లను ఆదేశించారు. ప్రాథమిక రంగానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తోన్న పథకాలకు అనుగుణంగా ఔత్సాహికులకు రుణ సదుపాయం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా రైతులకు, మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను సులభంగా అందజేయాలన్నారు. ఆర్.బి.ఐ. నిబంధనలు, వార్షిక రుణ ప్రణాళికకు అనుగుణంగా అధికారులు, బ్యాంకర్లు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మండలానికి ముగ్గురు చొప్పున లబ్ధిదారులను గుర్తించి అగ్రి క్లీనిక్స్ అండ్ అగ్రి బిజినెస్ సెంటర్లకు లోన్స్ అందించాలన్నారు. గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రాల కార్యకలాపాలను పెంచాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులకు చెప్పారు.సమావేశంలో ఎల్డీఎం శ్రీనివాసరావు, ఆర్బీఐ ప్రతినిధులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు, పలు శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సెంటనరీ మెగా క్రికెట్ కప్ ఎంట్రీలు పంపించేందుకు అక్టోబర్ 8 వరకు సమయం వుంది

**మొదటిపేజీ తరువాయి**

క్రీడా మైధానాలు కూడా ఈ పోటీలు జరగమన్నాయన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాల యం వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ.పీ రాజశేఖర్ మొదటి రెండు జట్లు ద్వారా మ్యాచ్ ఎంపిక చేస్తారన్నారు. ఈ మ్యాచ్ కు గ్రాండ్ ప్రైజ్ మణి ఉంటుందన్నారు. అలాగే ఓడిన జట్టుకు సర్టిఫికేట్ తోపాటు మెమోంటో అందించనున్నట్లు తెలిపారు. క్రికెట్ బట్టుకు మినిమమ్ 11 మంది క్రీడాకారులు తప్పని సరిగా ఉండాలని సూచించారు.కాష్ అవార్డుతోపాటు ట్రోపి వుంది ని, ప్రారంభ మ్యాచ్ ను ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ.పీ. రాజశేఖర్ పాల్గొని ప్రారంభిస్తాని తెలిపారు. సెంటనరీ క్రికెట్ ప్రారంభ "మ్యాచ్ విన్నర్ కి 50 వేలు, రన్నర్స్ కు 30 వేలు క్యాష్ అవార్డు అందించేయ నున్నమన్నారు. వచ్చిన టీమ్స్ అన్నిటి లో లక్కీ డీప్ ద్వారా సెంటనరీ క్రికెట్ ఇనాగరల్ కప్ మ్యాచ్ లక్కీడిప్ ద్వారా ద్వారా ఎందపిక చేయడం జరుగుతుందన్నారు. మెయిన్ సెంటనరి క్రికెట్ కప్



విన్నర్స్ కు ఒక రూ. 1 లక్ష రూపాయలు, రన్నర్ కు 50 వేల రూపాయలు నగదు బహుమతి అందించనున్నామన్నారు. సెమీ ఫైనల్స్ రెండు జట్టుకు 30 వేల రూపాయలు తో పాటు ట్రోఫీ ఉంటుందన్నారు. క్వాటర్ ఫైనల్స్ జట్లు 4 టీంలుకు 30 వేల రూపాయలతో పాటు ట్రోఫీ అందించడం జరుగుతుందన్నారు. ఫ్రీ క్వాటర్ ఫైనల్స్ జట్లు 8 కి 10 వేలు తోపాటు ట్రోఫీ అందించడం జరుగుతుందని, 32 జట్టులలో ఓడిన 16 జట్టుకు 5 వేలుతోపాటు ట్రోఫీ లు సర్టిఫికేట్స్ అందించడం జరుగుతుందన్నారు. బెస్ట్ బౌలర్ కి 5 వేలు, బెస్ట్ బ్యాట్స్ మెన్ కు 5 వేలు, ఫెర్ పై ఆవార్డు 5 వేల రూపాయలు అందించడం జరుగుతుందంన్నారు. జట్టులలో పాల్గొన్ని క్రీడాకారులకు మెడల్, ప్రశంసా పత్రం కూడా ఆంధ్రాయూనివర్శిటి సెంటనరీ సెలాబ్రేషన్ పురస్కరించుకుని మెడల్స్ ఉంటాయన్నారు. వివరాలకు 8247694448, 7989812773, 9848668654 నెంబర్లు ఫోను చేసి వివరాలు పొందవచ్చున్నారు..


































| | |
|---|---|
| స్వామివారి నిత్యకల్యాణం | రూ.1500 |
| అష్టోత్తర శతనామార్చన | రూ.100 |
| ధన్వంతరి హోమం | రూ. 516 |
| సుదర్శన హోమం | రూ. 516 |
| శ్రీమద్రామాయణ పారాయణ | రూ.5116 (7 రోజు) |
| సుందరకాండ పారాయణ | రూ.1500 (9 రోజు) |

శ్రీ స్వామివారి నిత్య అన్నదాన పథకంలో కనీస విరాళం రూ.1,116లు ఈ దిగువ తెలిపిన ఖాతాకు HDFC BANK VIZIANAGARAM, SRI RAMASWAMI VARI DEVASTHANAM Online A/C NO: 50200060003137 IFC CODE HDFC 0009610 ద్వారా చెల్లించి మీ గోత్ర నామాలు పూర్తి వివరాలు 9491000711 కి వాట్సాప్ లేదా మెసేజ్ పంపించాలని కోరుచున్నాం. చెల్లించిన 10 సంవత్సరాల కాలంలో మీరు కోరిన తేదిన 5గురికి అన్నదానం జరిపించబడును. స్వామివారి ఇ-హుండీ నిమిత్తం aptemples.ap.govt.in వెబ్ సైట్ ద్వారా లాగిన్ అయిన భక్తులు వారి మొక్కుబడులు మరియు కానుకలు గేట్ వే ద్వారా పేమెంట్ చేసి శ్రీస్వామివారికి చెల్లించవలెను. ఈ సేవల నిమిత్తం HDFC BANK VIZIANAGARAM SRI RAMASWAMI-VARI DEVASTHANAM ద్వారా చెల్లించి మీ యొక్క గోత్రనామాలతో పూర్తి వివరములు 9491000711 నెంబర్‌కు వాట్సాప్ లేదా మెసేజ్ పంపవలసినదిగా కోరుచున్నాం

శ్రీ పుసపాటి అశోక్ గజపతిరాజుగారు
ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & చైర్మన్

వై. శ్రీనివాసరావు
సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి






# పేదలకు వరం సూపర్ జీఎస్టీ సూపర్ సిక్స్



**మెలియాపుట్టి, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని జిఎస్టి పన్నులు తగ్గించిందని ,అదేవిధంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జనరంజక పాలన సాగిస్తున్నారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. బుధవారం మెలియాపుట్టి మండలం కోసమాల గ్రామంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్.. జీఎస్టీ.2.0 సంస్కరణలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మాట్లాడుతూ, ఒకవైపు సూపర్ సిక్స్ పథకాలు అమలు, మరోవైపు జీఎస్టీ తగ్గింపు, పేద, మధ్య తరగతి ప్రజలకు లబ్ది చేకూరుస్తున్నాయన్నారు. జీఎస్టీ తగ్గింపుతో కిరాణా సరకులు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి పేద ప్రజల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ట్రాక్టర్లు, చిన్న కార్లు, సైకిళ్ళు, స్కూటర్లు, టీవీ, ఏసీలపై జీఎస్టీ తగ్గింపుతో మధ్య తరగతి కుటుంబాలకు లాభం చేకూరుతుందన్నారు. రైతులతో కలిసి ట్రాక్టర్ పైఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు. సలాన మోహనరావు, మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు, బొచ్చు ప్రసాదరావు, బైరసింగి దినకర్, బమ్మిడి జగన్నాథరావు, తామాడ భాస్కరరావు, వెంకటరావు, తాసిల్దార్ బి పాపారావు, ఇంచార్జ్ ఎంపీడీవో. శ్రీనివాసులు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో. రవి, వ్యవసాయ శాఖ అధికారి. ఎస్.దాన కర్ణుడు, వెలుగు ఎపిఎం. త్రినాధమ్మ, పలువురు అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.












# నేడు మాంసం విక్రయాలు చేపట్టవద్దు



**చింతపల్లి, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన పురస్క రించుకుని నేడు (గురువారం) మాంసం విక్రయాలు చేపట్టవద్దని పంచాయతీ నుంచి మాంసం వ్యాపారస్తులకు నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా మాంసం (చికెన్) దుకాణ యజమాని కు, పంచా యతీ సిబ్బంది అనిల్, శ్రీను లు నోటీసులు అందజేశారు. గురువారం దసరా పర్వదినం అయినప్పటికీ జాతిపిత మహా త్మా గాంధీ జన్మదినం కావడం వలన పంచాయతీ ఈ నిర్ణ యం తీసుకున్నట్లు వారు తెలిపారు.










## దేశంలో తొలి గోల్డ్-బ్యాక్డ్ క్రెడిట్ లైన్

**- అందుబాటులోకి తెచ్చిన యాక్సిస్ బ్యాంక్**



**విశాఖ సిటీ, అక్టోబర్ 01, మేజర్‌న్యూస్:** భారత్‌లో తొలిసారిగా గోల్డ్ లోన్స్ ఆధారంగా క్రెడిట్ ఆన్ యూపీఐ సౌకర్యాన్ని యాక్సిస్ బ్యాంక్ ప్రారంభించింది. ఈ కొత్త ఆవిష్కరణతో, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్, స్వయం ఉపాధి పొందుతున్న వ్యాపారులు, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తమ బంగారం ఆధారంగా తక్షణ క్రెడిట్‌ను పొందగల అవకాశం ఉంటుందని బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మునీశ్ శారద వెల్లడించారు. యాక్సిస్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునీష్ శారదా మాట్లాడుతూ "గోల్డ్ లోన్స్ ఆధారంగా క్రెడిట్ ఆన్ యూపీఐ ప్రారంభించడం ద్వారా, బంగారానికి ఉన్న విశ్వసనీయతను యూపీఐ యొక్క సౌకర్యాన్ని కలిపి కస్టమర్లకు తక్షణ, అనువైన క్రెడిట్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ సౌకర్యం మరింత మంది కస్టమర్లను ఆకర్షించి, వారికి వారి ఆర్థిక వ్యవహారాలపై అధిక నియంత్రణను ఇస్తుందని విశ్వసిస్తున్నాం" అని తెలిపారు. ఇది డిజిటల్ లెండింగ్ ఎకోసిస్టమ్‌ను మరింత విస్తరించి, భద్రతతో కూడిన, సులభమైన క్రెడిట్ యాక్సెస్‌ను అందిస్తుందన్నారు.

## శిల్పారామంలో దసరా ఉత్సవాలు

**అబ్బురపరుస్తున్న చిన్నారుల సంస్కృతిక నృత్యాలు.**



**మధురవాడ, అక్టోబర్ 01, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, మధురవాడ జాతర శిల్పారామంలో దసరా ఉత్సవాలలో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం మహా నవమి పండుగ సందర్భంగా సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు మీనాక్షి డాన్స్ ఇన్స్టిట్యూట్ చిన్నారులచే నిర్వహించిన జానపద నృత్యములు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ ప్రదర్శనలో పలు అంసాలు ప్రదర్శించారు. వినాయక కౌతాం, ఘల్లు ఘల్లు, అబ్బవద్దు, రఘుకుల తిలక, లంబాడి సాంగ్, రాజాం కొండమీద, ప్రాణవాలయం, దసరా వచ్చిందయ్య, ఈ ప్రదర్శనలో నృత్యం చేసిన చిన్నారులు బిందు శ్రీ, యోగిని, లక్ష్మి ప్రియా, కుసుమ, సంకీర్తన ప్రతుషా, కల్పనా శరణ్య, నృత్య దర్శకత్యం డి. మీనా, దసరా ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురు వారం దసరా పండుగ నాడు జోష్ డాన్స్ అకాడమీ వారిచే కూచిపూడి మరియు జానపద నృత్యంలు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు పరిపాలన అధికారి రమేష్ రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులతో ముఖాముకి

**ఆనందపురం, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గుడిలోవ గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు చిన్నతల్లి అధ్యక్షతన స్వయం సహాయక సంఘాలు, గ్రామ సంఘం సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య కార్య నిర్వహణ అధికారి వాకాటి .కరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూక్ష్మ రుణ ప్రణాళికలు ద్వారా సభ్యులకు ఏ నెలలో రుణాలు ఎంత అవసరం అన్నది వివరాలు సేకరించారు. ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని శ్రీనిధి సామాజిక పెట్టుబడి ఆర్థిక అభివృద్ధికుటుంబ అవసరాల నిమిత్తం సభ్యులకు తెలియజేశారు. ఎస్ ఈ ఆర్పి ద్వారా మన డబ్బులు మన లెక్కలు యాప్ ద్వారా నిర్వహిస్తున్న సభ్యులకు పొదుపు సంఘాల లావాదేవీలను పొదుపు అప్పులు ద్వారా జరిగే విధానాన్ని పరిశీలన చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ బి .లక్ష్మీపతి, డిఆర్డిఏ విశాఖపట్నం, ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ వేములవలస, డిపిఎం



ఎల్ హెచ్, డిపిఎం జిల్లా సిబ్బంది, డిపిఎం ఫైనాన్స్, వివిధ మండలాలు ఏపీఎంలో సీసీలు వివోఏలు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించడం బాధ్యతగా తీసుకోవాలి :ఎమ్మెల్యే పల్లా



**గాజువాక, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** వృద్ధాప్యంలో ఉన్నవారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు.గాజువాక క్లబ్,వరిష్ట పౌరుల సమాఖ్య,లైన్స్ క్లబ్ మరియు వాయిస్ ఆఫ్ గాజువాక సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ వృద్ధుల దినోత్సవం క్లబ్ ఆడిటోరియంలో బుధవారం జరిగింది.సమాఖ్య చైర్మన్ ఎస్వి రమణ రాజు అధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వృద్ధులను ఎప్పుడూ గౌరవించాలని అన్నారు.పెద్దలంటే తనకు ఎంతో గౌరవం,అభిమానం అని తెలిపారు.వారి నుంచి ఎంతో నేర్చుకోవాల్సి ఉందని అన్నారు.వృద్ధుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.ప్రతిఏటా వృద్ధుల దినోత్సవం అనేకన్నా ఎల్డర్స్ డే అని పిలవాలని సూచించారు.ముఖ్యంగా ఈనాటి యువత ఎంత బిజీగా ఉన్నా ఇంట్లో ఉన్న తాత,మామలను కాపాడుకొని,భవిష్యత్ తరాలు ఎలా మెలగాలో వారి ద్వారా తెలుసు కోవాలని అన్నారు.అనంతరం 75 ఏళ్ళు దాటిన వృద్ధులను సత్కరించారు.కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కా సత్యనారాయణ,సౌత్ ఏసిపి వై.శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాసరావు,వార్డు కార్పొరేటర్ ఏజే స్టాలిన్,ఆర్కే హాస్పిటల్ ఎండి వేమూరి కృష్ణమూర్తి, లైన్స్ క్లబ్ సెకెండ్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నున్నా శ్రీనివాసరావు,వాయిస్ ఆఫ్ గాజువాక చైర్మన్ టీవీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆరిలోవలో రైతు బజార్ ప్రారంభం

**- ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**


**ఆరిలోవ, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** ఆరిలోవ,చిన గదిలి, పెదగదిలి ముడసర్లోవ,పాత డైరీ ఫారం పరిసర ప్రాంత వాసులకు అందుబాటులో రైతు బజార్ కావాలని ఎన్నో ఏళ్లుగా కంటున్న కల ఇప్పుడు నెరవేరింది. ఈ ప్రాంత వాసులు రైతు బజార్ కి వెళ్లాలంటే సీతమ్మధార,ఎంవీపీ కాలనీ ప్రాంతాలకు రెండు బస్సులు మారి వెళ్ళవలస వచ్చేది. ఈ నేపథ్యంలో స్థానికులు అభ్యర్థన మేరకు 80 లక్షల రూపాయలు వ్యయం తో తోట గురువు వద్ద 3000 చదరపు గజాలు విస్తీర్ణంలో నిర్మించిన రైతు బజారు బుధవారం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబు, జాయింట్ కలెక్టర్ మయూరి అశోక్ ప్రారంభించారు. 43 స్టాల్స్, ఒక ట్రైబల్ రెస్ట్ రూమ్, 250 లీటర్లు పర్ అవర్ కెపాసిటీ ఉన్న ఆర్ఓ ప్లాంట్ సౌకర్యాలు రైతు బజార్ లో ఉన్నాయని ఈవో నాయుడు తెలిపారు. ఈ రైతు బజార్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మార్వో పాల్ కిరణ్, పదవ వార్డ్ కార్పొరేటర్ మద్ది రామలక్ష్మి, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు, టిడిపి నాయకులు బుడుమూరి గోవింద్, గాడి సత్యం, ఒమ్మి అప్పలరాజు, ఏడవాక సన్యాసిరావు, పాత్ర కొండ ధర్మారావు, మజ్జి రమణి, ఒమ్మి



పోలరావు , జనసేన నాయకులు ధూళి రఘు, బిజెపి పార్టీ మెడికల్ వింగ్ కన్వీనర్ కేవీ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు కొండపల్లి సతీష్ బాబు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఏసీఏ - విడిసిఏ స్టేడియం లో వేదికగా మహిళ వరల్డ్ కప్ మ్యాచ్ లు

**మధురవాడ, అక్టోబర్ 01, మేజర్‌న్యూస్:** ఏసీఏ వీడిసిఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో మొదటి సారి ఐసిసి ప్రపంచ క్రికెట్ కప్ మ్యాచ్ లు జరగబోతున్నాయి. ఈ మైదానంలో అక్టోబర్ తొమ్మిది నుండి అక్టోబర్ ఇరవై ఆరు వరకు మొత్తం ఐదు మ్యాచ్ లు ఐ సి సి మహిళల ప్రపంచ కప్ 2025 మ్యాచ్ లు జరగనున్నాయి. ఐదు మ్యాచ్ లలో మొదటి మ్యాచ్ అక్టోబర్ తొమ్మిది భారత్ మరియు దక్షిణాఫ్రిక, రెండో మ్యాచ్ అక్టోబర్ పన్నెండు భారత్ మరియు ఆస్ట్రేలియా, అక్టోబర్ పదమూడు మూడో మ్యాచ్ భారత్ మరియు దక్షిణాఫ్రిక, నాలుగో మ్యాచ్ అక్టోబర్ పదహారు ఆస్ట్రేలియా మరియు బంగ్లాదేశ్, ఆఖరి మ్యాచ్ అక్టోబర్ ఇరవై ఆరున ఇంగ్లాండ్ మరియు న్యూజీలాండ్ జట్ల మధ్య జరగనున్నాయని ప్రపంచ కప్ ప్రారంబానికి ముందు ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు.ఐ సి సి మహిళల ప్రపంచ కప్ 2025 మ్యాచ్ ల కొరకు ఏసీఏ అంతర్జాతీయ క్రికెట్ మైదానంలో జరిగే బోయే మ్యాచ్ ల కొరకు స్టేడియంలో అన్నీ రకాల ఏర్పాట్లకు దాదాపు పూర్తయ్యాయని సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఏసీఏ నిర్వాహకులు తెలిపారు.






# ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జి.వి.ఎం.సి. జోన్ పరిధిలో 84వ వార్డు ఎస్.బి.ఐ. కాలనీ లో ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. పేదల సేవలో భాగంగా ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్లను బుధవారం పంపిణీ చేశారు. స్వయంగా ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు కలెక్టర్ పింఛన్లు అందించారు. శివారులో గల సేనాపతి మహలక్ష్మి ఇంటికి వెళ్లి, వారి సామాజిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి పరిస్థితిని చూసి చలించిన జిల్లా కలెక్టరు వారికి ఇళ్లు మంజూరుకు గల అవకాశాలను పరిశీలించి, ప్రతిపాదనలు పంపించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. పింఛన్ల పంపిణీ అనంతరం పంపిణీ తీరుపై ప్రజల స్పందనను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పెన్షను సకాలంలో, సరియైన మొత్తం అందుతున్నది లేనిది విచారణ చేసారు. పేదల సేవలో భాగంగా జిల్లాలో 257322 మంది లబ్ధిదారులకు 108 కోట్ల 63 లక్షల 35 వేల 500 రూపాయలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ రోజే శతశాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, కదలలేని స్థితిలో ఉన్నవారికి, కళాకారులకు తదితర అన్ని రంగాలకు చెందిన వాటికి కనీస పింఛను నాలుగు వేల రూపాయలు కాగా గరిష్టంగా పదిహేను వేల రూపాయల వరకు అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పథక సంచాలకులు శచీదేవి, గ్రామ,వార్డు సచివాలయ అధికారి మంజులవాణి, జివిఎంసి జోనల్ కమిషనరు కె.చక్రవర్తి, ఎపిడి వై.సంతోష్కుమార్ ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.



## జిఎస్టి సంస్కరణలు పేద,మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం

**- జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**




**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 1, మేజర్‌న్యూస్:** జిఎస్టి సంస్కరణలు పేద,మధ్యతరగతి వారికి ఆర్థికంగా ఎంతో వెసులుబాటును కల్పిస్తున్నాయని, ఆర్థిక పురోగతికి దోహదం చేస్తున్నాయని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ ద్వారా పేద, మధ్య తరగతి వర్గాలకు చేకూరిన లబ్దిని, కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. అనకాపల్లి జి.వి.ఎం.సి. జోన్ పరిధిలో 84వ వార్డు ఎస్.బి.ఐ. కాలనీ లో జిల్లాగ్రామీణాభివృద్ధి సంస్థ, స్వయం సహాయక సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన సూపర్ జిఎస్టి.. సూపర్ సేవింగ్స్ అవగాహన, ప్రచార కార్యక్రమంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, డిఆర్డిఎ ప్రోజెక్టు అధికారి శచీదేవి పాల్గొన్నారు. యలమంచిలి నియోజకవర్గం యలమంచిలి మండలం రేగుపాలెం గ్రామంలో శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ సూపర్ .. సూపర్ సేవింగ్స్ అవగాహన, ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు జి.ఎస్.టి. తగ్గింపు వలన కలిగిన ఆర్థిక ప్రయోజనాలతో సంఘాలను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. సంఘాల కార్యకలాపాలు మరింత విస్తృతం చేయాలన్నారు. స్వయం శక్తి సంఘాల మహిళలు డోర్ టు డోర్ కాంపెయిన్ చేస్తూ, జి ఎస్ టి తగ్గడం వల్ల రైతులకు ఎరువులు, ట్రాక్టర్ లు, పురుగు మందులు, వాటర్ పైపులు, మోటార్లు తదితర వాటిపై ఎంత ప్రయోజనం కలిగింది, టూత్ పేస్టులు, బ్రష్లు,నిత్యావసరాలు, వాహనాలు, మందులు, తదితర వాటిపై ఎంత లబ్ది వచ్చిందో అవగాహన కల్పిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా మండలాలు, గ్రామాల్లో సభలు, ఎగ్జిబిషన్లు, ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో గ్రామస్తులను, గ్రామ పెద్దలను, నాయకులను భాగస్వాములు చేస్తూ ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.

## ఇంటింటికీ సంక్షేమ భరోసా

**నర్సీపట్నం, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ చేర్చడమే లక్ష్యమని స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి స్పష్టం చేశారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో బుధవారం తెల్లవారుజాము 6 గంటలకే పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి వృద్ధులు, వికలాంగులను ఆప్యాయంగా పలకరించి, వారికి పెరిగిన రూ.4,000 పెన్షన్ నగదును అందజేశారు. కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని, అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పెంపు హామీని నిలబెట్టుకోవడం ప్రజలకు ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని ఆమె పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్ రావు, వార్డు నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం



**పాయకరావుపేట, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట మండలం శ్రీ రాంపురం గ్రామానికి చెందిన బసనబోయిన పోతురాజు గత సంవత్సరం కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. జనసేన రాష్ట్ర కార్యదర్శి,రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివ దత్ మృతుని కుటుంబానికి అండగా నిలబడి విద్యుత్ శాఖ నుంచి రావాల్సిన రూ.5 లక్షలు ఎక్స్గ్రేషియా ను మంజూరు చేయించి నామిని అకౌంట్లో వేయించారు.అలాగే ఆ కుటుంబానికి 25 కేజీల రైస్ బ్యాగ్ ను ఆయన చేతుల మీదగా అందించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బత్తిన శ్రీనివాస్,బత్తిన గోవింద్,పోలవరపు సన్యాసమ్మ, గుత్తుల రమణ,బసనబోయిన పెద్దోడు,పిల్లి శ్రీను, పోలవరపు నాగేష్,సన్నీ,గుత్తుల అప్పన్న,శ్రీను, దుర్గ,గుత్తుల తేజ్,జాను,లావేటి వీరబాబు, పోలవరపు సుబ్బు,లావేటి చంటి,జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జంతుబలి నిషేధం

**- నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం**

**: కమిషనర్ సురేంద్ర**

**నర్సీపట్నం, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** అక్టోబర్ 02, మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో కోడి/మేక/గొర్రె / గొడ్డు/పంది మాంసం, చేపల వ్యాపారాలు మరియు వినియోగం చేయుచున్న యజమానులకు మరియు మాంసాహార భోజన హోటల్ యజమానులకు తెలియజేయునది ఏమనగా తేదీ:02-10-2025 దిన "మహాత్మ గాంధీ జయంతి" జాతీయ దినోత్సవం సందర్భంగా జంతు బలి నిషేధించడమైనది. ఈ నిషేధ ఆదేశములు ప్రకారం తేదీ: 02-10-2025 (గురువారం) రోజంతా మాంసం మరియు మాంసాహారం అమ్మబడదు అని బోర్డు పెట్టవలసినదిగా వ్యాపార యజమానులకు తెలియజేయడమైనది. గురువారం నాడు జంతువులను బలి చేసినచో మరియు విక్రయాలు జరిపిన యెడల అపరాధ రుసుము విధించుటయే గాక మున్సిపల్ చట్టం, 1965 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని నర్సీపట్నం పురపాలక సంఘం కమిషనర్ సురేంద్ర తెలియజేశారు .



## అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదర్శం

**మునగపాక, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం జోడి ఎద్దులు బండిలా పరుగులు పెట్టిస్తున్న స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పై ఎన్డీఏ కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మునగపాక , అచ్యుతాపురం మండల ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే అచ్యుతాపురం అనకాపల్లి రోడ్డు విస్తరణ పై ప్రత్యేక దృష్టి పెట్టి రోడ్డు విస్తరణకు ఎన్ని ఆటంకములు ఎదురైనప్పటికీ రోడ్డు నిర్మాణం చేయాలి ప్రజల ప్రాణాలను కాపాడాలి అనే దృఢ సంకల్పంతో రోడ్డు నిర్మాణం చేపట్టారని మండల జనసేన ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ ఏవి సత్యనారాయణ తెలిపారు. అదే సమయంలో రెండు ప్రధాన బ్రిడ్జిలు శిథిలావస్థలో ఉన్న విషయం పరిశీలించి రెండు బ్రిడ్జిలకు పక్కనే శరవేగంగా రెండు బ్రిడ్జిలు నిర్మించారు 15 రోజుల క్రితం హరిపాలెం గ్రామంలో బ్రిడ్జి ప్రారంభమైంది నేడు అనగా 1 -10 - 2025న మునగపాక కావడం బ్రిడ్జి ప్రారంభం జరగడం ఎమ్మెల్యే పనితీరుకు నిదర్శనం అదేవిధంగా ప్రభుత్వ యొక్క సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా ప్రజలందరికీ అందేలా చేయడం తో రోడ్లు నిర్మాణం చేయడం ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం ఇలా అనేక సంక్షేమ చేయడంపై ఎన్డీఏ కోటమి నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ. గత ప్రభుత్వంలో వైయస్సార్ పార్టీ అధికారం ఉన్నప్పుడు మాజీ శాసనసభ్యులు ఉన్నప్పుడు 15 సంవత్సరాలు చేయలేని పనులను ఎమ్మెల్యేగా ఎన్నికైన ఒక సంవత్సరంలో ఎమ్మెల్యే సుందరపు పనులు చేయడం ఆయన తాలూకా పట్టుదలకు పనితనానికి నిదర్శనం అని కూటమి నాయకులు ప్రకటన ద్వారా తెలిపారు.



## సిబ్బంది సాయంతో మొదటి రోజే 92 శాతం పెన్షన్ లు పంపిణీ

**: ఎండిఓ మహేష్**

**రావికమతం, అక్టోబర్ 1, మేజర్‌న్యూస్:** మండలంలో మొదటిరోజు బుధవారం 92 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేసామని ఎండిఓ మహేష్ తెలిపారు. మండలంలో మండలంలో వివిధ కేటగిరీలకు చెందిన12,060 పెన్షన్ లకు గాను సాయంత్రానికి 11, 095 పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ చేశామని తెలిపారు. మిగిలిన వాటిని రెండు రోజుల్లో పంపిణీ చేస్తామని చెప్పారు. అత్యధిక శాతం పెన్షన్ కంపెనీకి కృషి చేసిన సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.






# పంట నష్టపరిహారాన్ని సత్వరమే అందించే దిశగా చర్యలు

## డీఎఫ్ఓను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర్ రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 01, మేజర్ న్యూస్ :** ఏనుగులు ధ్వంసం చేసిన పంటలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారాన్ని సత్వరమే అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి డీఎఫ్ఓ జి.ఏ.పి. ప్రసూనను ఆదేశించారు. పార్వతీపురం మండలం మరికి కృష్ణపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు ఏనుగుల గుంపు తమ పంట పొలాల్లోకి చొరబడి తాము సాగుచేసుకుంటున్న పంటలను ధ్వంసం చేస్తున్నాయని బుధవారం కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. తాము సాగుచేస్తున్న వరి,జొన్న,వెదురు గల సుమారు 50 ఎకరాల్లోని పంటలను ధ్వంసం చేశాయని, దాంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కావున నష్టపోయిన పంటలకు గాను సంబంధిత రైతులు, కౌలు రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించి తమను ఆదుకోవాలని జిల్లా కలెక్టరుకు దరఖాస్తును అందజేశారు. దరఖాస్తు పరిశీలించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, జరిగిన పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందజేయాలని, అలాగే నష్టపోయిన గిరిజన రైతులకు త్వరగా నష్టపరిహారం అందించే దిశగా సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా అటవీ శాఖ అధికారి జి.ఏ.పి.ప్రసూనను కలెక్టర్ ఆదేశించారు. అలాగే ఏనుగుల విడిది కొరకు చేపట్టిన తాత్కాలిక విశ్రాంతి కేంద్రం పనులను పరిశీలించి, వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. దీంతో రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేసారు.





















### టార్పాలిన్లు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆర్ట్స్ సంస్థ ఆధ్వర్యంలో గుమలక్ష్మీపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రభుత్వవిప్ తోయక జగదేశ్వరి చేతుల మీదుగా రైతు ఉత్పత్తి దారుల సంఘాలకు టార్పాలిన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్ట్స్ సంస్థ అందిస్తున్నటువంటి సబ్సిడీ వ్యవసాయ పరికరాలు రైతులందరు ఉపయోగించుకోవాలన్నారు. ఆలాగే పృకృతి వ్యవవసాయం అందరూ చేసి ఆరోగ్యావంతమైన పంటలు పందించాలన్నారు.